## పరిచయం:

# నాయకుని వెంబడిస్తూ ఉండండి!

## (2 థెస్సలొనీకయులకు)

మీరెప్పుడైన ఎవరికైనా ఎక్కువ సహాయము కావాలసిన వారిని, లేదా మార్పు లేక వారి సమస్యలను జయించుటకు సహాయాన్ని అనగా నమ్మకమును, సలహాను, లేదా సహాయాన్ని అందించారా? ఈ విధమైన అనుభవము నిరాశపరచునది మరియు నిరుత్సాహపరుచునది.

దేవునిచే ప్రేరేపించబడినదైన 1 థెస్సలొనీకయులకు వ్రాసిన పత్రిక వ్రాయుట ద్వారా థెస్సలొనీకయాలో ఉన్న క్రైస్తవుల సమస్యలను మరియు శోధనలను పరిష్కరించునని పౌలు నిరీక్షించియున్నాడు. కానీ అక్కడ పరిస్థితి అలా లేదు. చాలా స్పష్టముగా చూచినట్టయితే, కొన్ని నెలల తరువాత కూడా కొన్ని అవే పాత సమస్యలు యింకను ఉన్నాయి. మరియు కొన్ని క్రొత్త సమస్యలు కూడ కనిపించాయి!

వారి ఉపదేశకులేమి చేసారు? అటువంటి పరిపక్వత లేని సహోదరులనుబట్టి వారు తమ "చేతులను కడుగుకొన్నారా"? థెస్సలొనీకయుల తప్పులను ఎత్తి చూపుటకు వారు యితర సంఘములకు వ్రాశారా? వారిలో కొంతమంది తప్పులను బట్టి లేదా కొంతమంది కఠినమైన శ్రమలవలన రాలిపోతున్న దానినిబట్టి అనుభవం లేని క్రైస్తవులను దండించారా? చింతించకుడి కానీ మీ అపరిపక్వత స్థితిలోనే ఉండాలని వారికి చెప్పారా?

లేదు! వారు వీటిలో దేనిని చేయలేదు. పోరాడుచున్న మరియు బాధపడుచున్న ఈ సహోదరులకు సలహానిచ్చుటకును, వివరణను యిచ్చుటకును, హెచ్చరించుటకును మరియు ప్రోత్సహించుటకును వారికి మరి యొక పత్రికను పంపించిరి. ఈ నూతన క్రైస్తవులకు యింకను బోధించబడవలసియున్నదని వారు నమ్మిరి, మరియు పౌలు, సిల్వాను, మరియు తిమోతియు వారికి బోధించాలనుకున్నారు. బోధయందును, ప్రోత్సాహమందును, మరియు యితరులతో సంభాషణయందును, చివరికి వారి జీవితములో కొనసాగుచున్న సమస్యలలో మరియు నూతనంగా తలెత్తిన సమస్యలలో మనలను మనము భద్రపరచుకొనుటకు మనకు ఈ పుస్తకం ఒక పాఠము. సమస్యలను ఎదుర్కొంటున్న యితరులకు మనమెట్లు సహకరించగలము?

### దేవుని వాక్యమును వివరించుటకు యిష్టపడు

మనము ఎదోఒక విషయాన్ని మనచుట్టూ ఉన్నవారికి చెప్పాము కాబట్టి వారు దాని విన్నారు, అర్థము చేసుకొన్నారు, విశ్వసించారు, గుర్తుంచుకొన్నారు, మరియు దానిని ఎల్లప్పుడు అభ్యసిస్తారని మనము కొన్నిసార్లు అనుకుంటాము.

నిజమైన మరియు స్థిరమైన మార్పును కలిగియుండుట అనేది చాలా మందికి కష్టమైనదిగా ఉండును. సామర్థ్యాలలో, అంగీకరించుటయందు, జ్ఞానములో, తెలివితేటలలో, సాంఘీక మరియు కుటుంబ వాతావరణము మరియు యితర కారణాల మధ్య భేదమనేది తప్పక మార్పును అటంకపరచును. ఆజ్ఞను వినుటకు మరియు దానిని ఆచరణలో పెట్టుటకును

మధ్యగల ప్రతి అడుగునా జరిగే విధేయతా ప్రక్రియ తప్పిపోవును.

ప్రతిఫలముగా, ప్రజలు బైబిల్ సంబంధమైన నియమాలను వారు అర్థము చేసుకొనేంతవరకు ఓపికగా మరియు సంపూర్ణముగా బోధించబడవలసినవారైయున్నారు. వారి ప్రశ్నలకు సమాధానం చెప్పాలి, మరియు అంశముపై వారికి కలిగియున్న తప్పు ఆలోచనలన్ని అసత్యములైనవని నిరూపించబడాలి. మనము ఉపయోగించు మాటలు, మనము వాటిని చెప్పు విధానము, మనమిచ్చు ఉదాహరణలు, అదేవిధముగా మనము చూపు ఉదాహరణలు ఒక వ్యక్తి దేవుని సంకల్పమును అర్థము చేసుకొనే శక్తిని హెచ్చించును లేదా ఆటంకపరచును.

ఎందుకు ఇది చాలా ప్రాముఖ్యమైనది? ఎందుకనగా ఆత్మల రక్షణ అపాయములో ఉంది! ఇది ప్రాముఖ్యమైనది. “నిన్నుగూర్చియు నీ బోధను గూర్చియు జాగ్రత్త కలిగియుండుము, వీటిలో నిలుకడగా ఉండుము; నీవీలాగుచేసి నిన్నును నీ బోధవినువారిని రక్షించుకొందువు” (1 తిమోతి 4:16) అని యువకుడైన తిమోతికి చెప్పబడింది. ప్రజలకు వారి ఆత్మల రక్షణ కొరకు సహకరించడంలో అతడు జాగ్రత్తగాను, సంపూర్ణముగా మరియు పొందిక కలిగియుండవలసిన వాడైయున్నాడు.

ఇతరులకు సహకరించుటలో మనము ఓపిక కలిగినవారమై యుండవలెను. అర్థము చేసుకొనుటను మరియు నిశ్చయించుకొనుటను మనము తప్పక అంచనా వేయాలి. సందేశము యితరుల యొక్క జీవితములలోనికి, మనస్సులోనికి, హృదయములోనికి ప్రవేశించిందని నిశ్చయించుకొనే ముందు మనము వారి మాటలోను, మరియు జీవితములోను, సందేశమును గ్రహించారని అనుటకు రుజువును మరియు సాక్ష్యమును చూడవలెను.

### సలహాను మరల చెప్పుటకు యిష్టపడు

ప్రజలు ఏదైనా ఒక విషయాన్ని పూర్తిగా అర్థము చేసుకొన్నప్పటికిని వారు దానిని గుర్తుంచుకొంటారని లేదా అభ్యసిస్తారని అర్థము కాదు. ఎవరైనా ఒకరు ఉపదేశమును అంగీకరించినను, అర్థము చేసుకొన్నను, దానిని తెలుసుకొనినను అతడు అర్థము చేసుకొనినదానిని తన యొక్క సొంత పరిస్థితికి అన్వయించుకొనుట మరచిపోవచ్చు. బోధించబడిన బోధ గొప్ప ప్రభావమును చూపటానికి మనము మరలా మరలా ఆ సందేశమును బోధించాల్సిన అవసరం ఉండవచ్చు. కొన్నిసార్లు వారికి మరలా బోధించ సమయం వారాల కొలదియైనా లేదా సంవత్సరాల కొలదియైన అయియుండవచ్చు.

యేసు శిష్యులు ద్వారా యేసును గూర్చిన బోధలు విన్న మొదటి శతాబ్దపు క్రైస్తవులు ఈ విధముగా చెప్పబడ్డారు, “అయితే ప్రియులారా, అంత్య కాలమునందు తమ భక్తిహీనమైన దురాశల చొప్పున నడుచు పరిహాసకులుందరని మన ప్రభువైన యేసుక్రీస్తు అపొస్తలులు పూర్వమందు మీతో చెప్పిన మాటలను జ్ఞాపకము చేసికొనుడి” (యూదా 17). “పరిశుద్ధ ప్రవక్తలచేత పూర్వమందు పలుకబడిన మాటలను, ప్రభువైన రక్షకుడు మీ అపొస్తలుల ద్వారా ఇచ్చిన ఆజ్ఞలను మీరు జ్ఞాపకముచేసికొనవలెనను విషయమును మీకు జ్ఞాపకముచేసి, నిర్మలమైన మీ మనస్సులను రేపుచున్నాను” (2 పేతురు 3:2).

ఇంతకు ముందే ఈ భోదను స్వీకరించిన క్రైస్తవులకు వారికి ఉపదేశించినవి తిరిగి జ్ఞాపకము చేయబడినది: “... మెట్టుకు నా సహోదరులారా, ప్రభువునందు ఆనందించుడి. అదే

సంగతులను మీకు వ్రాయుట నాకు కష్టమైనది కాదు, మీకు అది క్షేమకరము" (ఫిలిప్పీయులకు 3:1); "నేను ఈ గుడారములో ఉన్నంతకాలము ఈ సంగతులను జ్ఞాపకముచేసి మిమ్మును రేపుట న్యాయమని యెంచుకొనుచున్నాను" (2 పేతురు 1:14); "ప్రియులారా, యీ రెండవ పత్రిక మీకిప్పుడు వ్రాయుచున్నాను ... మీకు జ్ఞాపకముచేసి, నిర్మలమైన మీ మనస్సులను రేపుచున్నాను" (2 పేతురు 3:1).

యేసు యొక్క రెండవ రాకడను గూర్చి థెస్సలొనీకయాలోని క్రైస్తవులకు *మరలా* చెప్పవలసిన అవసరమున్నదా? యిష్టపూర్వకముగా పనిచేయువారుగా నుండునట్లు వారు *తిరిగి* ప్రోత్సహించబడాలా? శ్రమలను సహించులాగున వారికి యింకా *ఎక్కువైన* ప్రోత్సాహము అవసరమైయున్నదా? ప్రతి సందర్భములోను దీనికి జవాబు "అవును" అనేది, "అవును" కాబట్టి వారికి వ్రాసిన ఈ రెండవ పత్రిక వారికి దేవుని యొక్క ఆజ్ఞలను తిరిగి జ్ఞాపకము చేసినది మరియు వివరించినది. దేవుని బోధ మరలా మరలా బోధింపతగినది!

ఇంతకు ముందు గతములో నేర్పించబడిన పాఠములు గుర్తుంచుకొనబడ్డాయని ఎవ్వడును అనుకొనవద్దు. ప్రజలు విశ్వాసమును గూర్చి ప్రాథమిక అంశాలను ఎరిగియున్నారని మరియు విశ్వసించారని ఎప్పుడును భావించకు. విరుద్ధమైన సలహాలు వారు ఎన్నడును స్వీకరించరని అనుకొనవద్దు. ప్రజలకు వారి జీవితాలకై దేవుని సలహాలను మరలా మరలా యిచ్చుటకును ఎన్నడను చింతించకుడి!

### ప్రోత్సహించుటకు యిష్టపడు!

దేవుని సంకల్పమును నేర్చుకొనుటలోను మరియు సాధనం చేయుటలోనుగల ఇబ్బందులపట్ల దురుసుగా ప్రవర్తించడానికి మనము శోధించబడవచ్చు. ఎవరికి బోధిస్తున్నామో వారు "అవిశ్వాసనీయులని" మనము అనవచ్చు లేదా అట్టి భావాన్ని వ్యక్తీకరించవచ్చు. ఇది తరచూ మనం ఎవరికి బోధించాలనుకున్నామో లేదా సలహాలివ్వాలనుకున్నామో వారి మొండితనం కంటె ఒకనిలోని దీర్ఘశాంతము యొక్క లేమిని సూచించుచున్నది.

మనము ప్రతి స్నేహితునియందును మరియు విద్యార్థియందునుగల శక్తి సామర్థ్యములను తప్పక చూచి, ప్రోత్సహించవలెను. ప్రభావము చూడటానికి కొన్ని నెలలు, వారములు, లేదా చివరకు సంవత్సరాలు కూడ పట్టవచ్చు. థెస్సలొనీకయులకు వ్రాసిన మొదటి మరియు రెండవ పత్రికలు ఈ క్రైస్తవుల శక్తి సామర్థ్యములను ఉపదేశకులు చూడగలరని తెలియజేయుచున్నాయి.

"మీరు చేయగలరని మాకు తెలుసు"; "మీరు భద్రపరచబడగలరని మేము నమ్ముచున్నాము"; మరియు "మీరు విజయం సాధించెదరని మాకు తెలుసు" అనే మాటలు నిజముగా 2 థెస్సలొనీకయులకు 3:4లోని వాక్య భాగము యొక్క భావమును వ్యక్తపరచుచున్నాయి. మనము బోధించాలనుకున్న మరియు ప్రోత్సహించాలనుకున్న మరియు స్నేహితులుగా ఉండాలనుకున్న వారికిని మరియు మనకు మధ్యగల ప్రోత్సాహకరమైన సంబంధము దేవుడేమి కోరుకొనుచున్నాడో వారు తెలుసుకొనులాగున వారికి సహకరించుట ఎల్లప్పుడు ఉపయోగకరమైనది. ప్రజలు వారికి దేవుడిచ్చిన శక్తిసామర్థ్యమును గుర్తించి దేవుని సహకారముతో దేవుడు ఆశించిన ప్రకారము జీవించులాగున మనము మన జీవితంలో ఆ విధమైన ప్రోత్సాహకరమైన మాటలను మరియు క్రియలను అభివృద్ధి చేసుకొనుటను

లక్ష్యముగా కలిగి జీవించాలి.

## ముగింపు

క్రీస్తునందు ప్రోత్సహించునటువంటి అపొస్తలుడినుండి నీవు ఒక లేఖను పొందుటను గూర్చి నీవేమనుకొంటావు? మీరు దానిని తప్పక చదువుదురు, బహుశ చాలా సార్లు చదువుదురు. మీరు దానిని దాచిపెట్టుకొందురు, బహుశ ఒక ప్రత్యేకమైన స్థలములోనే దాచుకొందురు. దానిలోని సలహాను పాటించడానికి బహుశ నీవు ప్రత్యేకముగా ప్రయత్నము చేస్తుండవచ్చు.

ఒక విధముగా, మీరు అలాంటి అనేక పత్రికలను కలిగియుంటిరి. వాటిలో రెండు థెస్సలొనీకయందున్న క్రైస్తవులకు వ్రాయబడినవి. పరిస్థితులు ఏమైనప్పటికి నీవు క్రీస్తును అనుసరిస్తూ ఉంటావని – కొనసాగుతూ మేలును పొందుటకు అవి భద్రపరచబడ్డాయి. ఇదే ఈ ఉపదేశకులు ఈ క్రైస్తవులకొరకు కోరుకొన్నారు, మరియు మీ కొరకు కూడ కోరుకొనియున్నారు. దేవుని యొద్దనుండి వచ్చిన ఈ సందేశములను వినుము, వాటిని మరలా, మరలా చదువుకొనుము. వాటిని మీ హృదయములోను మరియు మనస్సులోను దాచుకొనండి, వాటిని గుర్తుంచుకొనండి మరియు అనుసరించండి, అవి మీ ఆత్మను రక్షించును!